# నగర హృదయం



"భగవత్స్వరూపుడవైన న్యాయమూర్తీ! ఈయన ప్రజాస్వామ్యసిద్ధాంతాల ననుసరించి ఈబిసేమియా రాజ్యప్రజలచే ఎన్నుకొనబడినారు. ఈ రాజ్యానికి ప్రధాన నాయకు లయారు. 'ధర్మమార్గంలో పరిపాలన సాగిస్తాను; ప్రజల శాంతిభద్రతలను కాపాడతాను; ప్రజాశ్రేయస్సుకై, రాజ్య ఔన్నత్యానికై నా సర్వస్వాన్ని త్యాగం చేస్తాను; ప్రజాసేవలో నా అసువులు త్యజిస్తాను' అని దేవుని ఎదుట ప్రమాణంచేసి

వేదుల లక్ష్మణమూర్తి

*స్వాతంత్ర్య పరిరక్షణం అసిధారావ్రతం. అతివాదం విపత్కరం. 'దేశానికి ప్రమాదం' అన్న నినాదం ఏ సమయంలో అయినా ప్రజల యుక్తాయుక్త వివక్షణ జ్ఞానం హరించివేయగలదు. కనుకనే ప్రజాస్వామ్యంలో ప్రజలు అప్రమత్తులు కారాదు.*

రాజ్య పాలనాధికారాన్ని చేపట్టారు. కాని, పదవిని స్వీకరించిన కొలది కాలానికే వీరి బుద్ధి మారింది. రాజ్యప్రజలు వీరి దృష్టికి కుక్కలవలె, పిల్లులవలె కనుపించ సాగారు. రాజ్యాన్ని వ్రేళ్ల మీద ఆడించగలమనే ధైర్యం, అహంభావం వీరిలో అభివృద్ధి చెందాయి. అక్రమ ఉపాయాలద్వారా పాలకవర్గంలోని అధిక సంఖ్యాకులను కూడగట్టుకొని నిరంకుశత్వం వహించడం మొదలుపెట్టారు. మాననీయుడవైన న్యాయాధీశా! నేను చేసే ఆరోపణలలోని సత్యాన్ని నిరూపించడానికి తగినన్ని ఆధారాలు, ఋజువులు ఉన్నవని మనవి చేస్తున్నాను.'' అది రోమను సామ్రాజ్యకాలం. ఐరోపాఖండమంతా చిన్నచిన్న రాజ్యాలుగా ఉండి ఆయా రాజ్య ప్రజలచే ఎన్నుకొనబడే నాయకులచే పాలించబడుతూ ఉండేవి. ఒక్కొక్క నగరమే ఒక్కొక్క రాజ్యంగా ఉండేది. అట్టి రాజ్యాలలో ఒకటైన 'బిసేబియా' కు నాయకుడు ఫెరూషియస్. నేడతడు న్యాయస్థానంలో ముద్దాయిగా నిలబడ్డాడు. వానిది ఎర్రని దేహచ్ఛాయ. ముడులు తిరిగిన రాగిజుట్టు వాని తలమీద పీచుటోపీలా ఉంది. ఎర్రని గాజు పెంకుల్లాంటి వాని కళ్లలో పచ్చని కనుపాపలు మెరుస్తున్నాయి. పెద్దపులివలె ఆతడు మత్తుగాను, క్రూరంగాను చూస్తున్నాడు తన ప్రతికక్షి వైపు. పొడుగ్గా కొనతేరిన వాని పెద్ద ముక్కు వాని తీవ్ర స్వభావాన్ని సూచిస్తూ ఉంది. ఎర్రని మాంసపు ముక్కను నోట కరచుకొన్నట్లుగా వాని పెదవులు రెండూ దళసరిగా ఎరుపెక్కి ఉన్నాయి. ఉంగరాలుగా ముడులు తిరిగి చెంపలను, చిబుకాన్ని అంటిపెట్టుకుని ఉంది వాని గడ్డం. పలచగా రాగితీగవలె ఉన్న మీసాలు ఆ గడ్డంతో కలిసిపోయాయి. ఎర్రని మాంసపు ముద్దలు కట్టినట్లుగా వాని దండల కండలు వరులుగా చేతితోపాటు కదులుతున్నాయి. వాని వక్షము, చేతులు, కాళ్ళు రాగిరోమాలతో ఆచ్ఛాదితమై ఉన్నాయి. రోమాలు తక్కువగా ఉన్నచోట రక్తనాళాలు శరీరంమీద అంటించినట్లుగా పొంగి కనుపిస్తున్నాయి. వాని కటిప్రదేశాన్ని చుట్టుకొనిఉన్న నీలిగావంచా తొడలను సగమువరకూ కప్పుతూంది. భుజంమీదనుండి గావంచాలోకి జొనిపిన ఎర్రని ఉత్తరీయం, డవాలువలె ఉంది. నిన్నటివరకునూ రాజదుస్తులతో ఉన్న ఫెరూషియస్ నేడు సామాన్య పౌరుని వేషంతో న్యాయస్థానంలో నిలబెట్టబడ్డాడు. పులిని వేటాడ్డానికి మేకను ఎరగా కడతారు. దాని ఎదుటికి వచ్చిన పులి కొంతసేపు స్థిరంగా దృష్టి నిలిపి తన ఎరను నిదానించి చూస్తుంది. సరిగా అట్లే చూస్తు

# నగర హృదయం

న్నాడు ఫెరూషియస్ తన ప్రతికక్షి వైపు.

బాణాన్ని సంధించడానికై ఎత్తిన ధనుస్సువలె సన్నగా, పొడుగ్గా, బింకంగా ఉన్న ప్రతికక్షి సింప్సన్ తన అభియోగాన్ని న్యాయమూర్తికి నివేదిస్తున్నాడు. వాని మాటల్లో కర్కశత్వంగాని, కోమలత్వంగాని లేదు. వాని వాగ్ధోరణి శంఖధ్వనిలా ఆ విశాల న్యాయస్థాన భవనంలో ప్రతిధ్వనిస్తూంది. నిన్నటివరకూ తమకు అధినేతగా ఉన్న వ్యక్తి భవిష్యత్తును తెలుసుకొనడానికై ఉత్సుకులై, న్యాయస్థానంలో నిలిచిఉన్న దాదాపు వెయ్యిమంది ప్రజలను మంత్రముగ్ధులనుగా చేస్తూంది వాని వాగ్ధోరణి. సింప్సన్ తన కథనాన్ని సాగించాడు—''న్యాయదేవతా! నా విన్నపాన్ని శ్రద్ధాళురై ఆలకించ ప్రార్థన. ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అణగద్రొక్కిన కొలదీ తన ప్రాభవం పరిఢవిల్లుతుందని భావించారు ఈ వ్యక్తి. అందులకు అనుకూలమైన శాసనాలు చేశారు. వాటిద్వారా వీరు ప్రజాస్వామ్య సిద్ధాంతాలను భగ్నం చేశారు. సాటి మానవుల కష్టనష్టాలకు సానుభూతి చూపి సహాయం చేయడానికి మారుగా సహజమైన చిన్నచిన్న పొరపాట్లకు, అపరాధాలకు కఠినమగు దండనలు విధింపజేస్తున్నారు. మానవత్వాన్ని హత్యజేస్తున్నారు. యుద్ధోన్మాదులైన ఇతర రాజ్యాధినేతలతో చేతులు కలిపి మానవ మారణహోమానికి సమిధలు సేకరిస్తున్నారు. నిరంకుశత్వాన్ని నిర్మూలించి ప్రజాస్వామికాన్ని పటిష్ఠం చేద్దామనే మన ఆదర్శం వీరి నాయకత్వంలో అడుగంటిపోతూంది. మళ్ళీ నిరంకుశత్వానికే దారితీస్తూంది ప్రస్తుత పరిపాలనా విధానం. మాన్యుడవైన న్యాయాధీశా! మానవతా విరోధి, రాజ్యద్రోహి, ప్రజావిరోధి అయినవ్యక్తి ప్రజానాయకుడుగా పనికిరాడు. అంతేకాదు. అట్టివ్యక్తి దండనార్హుడు. ప్రజాద్రోహి, రాజ్యద్రోహి అయిన వ్యక్తి ఎట్టి పదవిలో ఉన్నవాడైనా శిక్షను అనుభవించాలి. రాజ్య పాలకవర్గంలో ఒకడనైన నేను ప్రజాహితమునూ, రాజ్య శ్రేయస్సునూ కాంక్షించి ఈ అభియోగాన్ని న్యాయదేవతా సన్నిధిని నివేదించుకొంటున్నాను. న్యాయ విచారణ జరిపించి దోషికి ఉచితమగు శిక్ష విధించ ప్రార్థన.''

సింప్సన్ యువకుడు. ఆరడుగుల పొడగరి. కోలముఖం, పిల్లికళ్లు, నల్లని చిన్న గడ్డం, గిరజాల జుట్టు. శరీరాన్ని అంటిపెట్టుకొన్న బనియను వంటి తెల్లచొక్కా, దానిపై నల్లని వేస్ట్‌కోటు, మోకాళ్ళ దిగిన పంట్లాం—ఇది వాని బాహ్యరూపం. ఉండీలబద్దలా, ఛాతీ విరుచుకొని న్యాయమూర్తికి ఎదుట ఎడమవైపుగా నిలబడి తన అభియోగాన్ని విన్నవించాడు. వాని కెదురుగనే అపరాధులు నిలబడే తిన్నెమీద నిలబడ్డాడు ఫెరూషియస్. వారిద్దరికీ ఎదుట కొంచెందూరంలో న్యాయపీఠం ఉంది. దానిపై ఆసీనుడైన వ్యక్తి వృద్ధుడు. తెల్లని పొడుగాటి గడ్డం, బట్టతల, పచ్చని శరీరం. నల్లని వదులైన అంగరఖా ధరించాడు. వాని కిరువైపుల తెల్లని అంగరఖాలు ధరించిన నడివయస్సులోని ఇద్దరు వ్యక్తులు కూర్చుని ఉన్నారు. వారిలో ఒకడు మత గురువు. రెండవవ్యక్తి రాజ్యతంత్రజ్ఞుడు.

ప్రధానంగా పేర్కొనబడిన ఈ వ్యక్తులు అయిదుగురి చుట్టూ ఆయుధహస్తులైన పాతికమంది సైనికులు నిలబడి ఉన్నారు. వారివెనుక చుట్టూ రాజకీయోద్యోగులు, పాలకవర్గమువారు చేరి ఉన్నారు. వారివెనుక రమారమి వెయ్యిమంది రోమన్ ప్రజలు నిలబడి ఉన్నారు. ఆ రాజ్యానికి సంబంధించిన ప్రముఖ కార్యకలాపాలన్నింటికిని కేంద్రస్థానమైన ఆ న్యాయస్థాన భవనం జనంతో కిటకిటలాడుతూంది.

సింప్సన్ అభియోగకథనం సాగినంతసేపూ ఆభవనంలో నిస్తబ్ధనీరవ వాతావరణం ఏర్పడింది. సర్కసులో పెద్దపులితో చెలగాటలాడుతూ ఉంటాడు ఒక ఆటగాడు. ఏ క్షణంలో పెద్దపులి ఆటగాడిమీద తిరగబడుతుందో అని చుట్టూ ఉన్న ప్రేక్షకుల హృదయాలు భయం భయంగా కంపిస్తూ ఉంటాయి. ఫెరూషియస్ ఎదుట నిలబడి నిర్భయంగా నేరారోపణచేసే సింప్సన్‌నుచూస్తూ, 'ఇంక చాలిస్తే బాగుండును, ఫెరూషియస్ ఎదుటనే ఇంత నిర్భయంగా మాట్లాడతాడేమిటి?' అని ప్రజల హృదయాలు భయంతో పీకులాడుతూ ఉన్నాయి. సింప్సన్ వాగ్ధోరణి సమాప్తం కాగానే ప్రజానీకమంతా ఒక్కసారి దీర్ఘంగా ఉచ్ఛ్వాస నిశ్వాసాలు సాగించారు. 'అమ్మయ్య, ఇప్పటికైనా చాలించాడు. బ్రతికిపోయాడు' అనుకున్నారు. బెబ్బులిలా ఉన్న ఫెరూషియస్ ఏక్షణంలో సింప్సన్‌మీదపడి వానిని ముక్కలు ముక్కలుగా విరిచేస్తాడో అని ప్రజల భయం.

''అపరాధి వాఙ్మూలము వినగోరుతూంది న్యాయస్థానం'' అన్నాడు న్యాయాధీశుడు బొంగురు గొంతుతో.

ప్రజలలో సంచలనం కలిగింది. వారి గుసగుస ధ్వనులతో భవనం ఆవిరి యంత్రంలా ధ్వనించింది ఒక్క నిమిషం. మళ్ళీవెంటనే ఏ విధమైన శబ్దంలేక స్తంభించుకొనిపోయింది. ఫెరూషియస్ మాట్లాడుతాడంటే పెద్దపులి గర్జనకదా మరి ! అందుచేత వారు గుండెలను కొంచెం అదుపులో పెట్టుకొన్నారు.


''ప్రజాస్వామ్య సిద్ధాంతాలను అతిక్ర

మించి నేను పాలన సాగించిన మాట యథార్థం. రాజ్యక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుంటే అలా చెయ్యడం తప్పనిసరి. నేను సిద్ధాంతాలకు దాసుణ్ణి కాను. దేశకాలపరిస్థితుల ననుసరించి సిద్ధాంతాలను సంస్కరించడం నా అభిమతం. సమస్త సిద్ధాంతాలకు మూలం స్వాతంత్ర్య రక్షణ. అందుకు రాజ్యానికి అర్థబలం అంగబలం సమృద్ధంగా ఉండాలి. ప్రజలలో అవినీతి నశించాలి. వారి జీవన ప్రమాణం పెరగాలి. విద్యా వివేకాలు పెంపొందాలి. అంతవరకు ఒకరకమైన ఏకాధిపత్యం ఉండితీరాలి. అంధానుకరణ, అసమర్థుల ఆలంబనం. వివేకహీనులు, అనుభవశూన్యులు, అంధానుకరణమే తప్ప స్వతంత్ర యోచనాశక్తిలేని ఈ గొర్రెలు ఏదో ఒకనాడు నన్నీవిధంగా అపరాధిగా నిలబెడతాయని నాకుముందే తెలుసు. నాకు మరణదండన విధిస్తారనికూడా నే నెరుగుదును. ఖడ్గంచేతబట్టి నేను తిరుగుబాటుచేస్తే నన్ను శిక్షించగలిగే వాడెవడూ ఈరాజ్యంలో లేడు. నేనే శిక్షించ గలను అనేకవందలమందిని. కాని, ఛా ! అది నా సిద్ధాంతాలకు విరుద్ధం. నాబలిదానం ద్వారా ఈ రాజ్యం ఎన్నోవిషయాలు నేర్చుకొని బాగు పడుతుంది. దండన అనుభవించడానికి నేను సంసిద్ధుణ్ణి." ఫెరూషియస్ కంఠం పెద్దపులి గర్జనలాంటిది. ఆధ్వని కర్కశంగా వినపడుతుంది. వాని మాటలు జంకూగొంకూ లేనివి. ఇది సక్రమమని తనకు తోచిన పనినే అతడు చేస్తాడు. వానిమనస్సు దృష్ట్యా తప్పుచెయ్యడం గాని, తప్పు చేశానని ఒప్పుకోనడం గాని, చేసినతప్పును కప్పి పుచ్చుకోవడానికి అసత్యమాడటం గాని వానివల్ల కాదు.

న్యాయ విచారణ ముగిసింది. ప్రజావిశ్వాస్వానికి దూరుడై, పాలకవర్గానికి ప్రతికక్షియైన కారణంచేత ఫెరూషియస్ రాజ్యద్రోహిగాను, ప్రజలకు అవిశ్వాసపాత్రుడుగాను, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరోధిగాను, విప్లవకారుడుగాను నిరూపించబడ్డాడు. వానికి మరణ దండన విధించింది న్యాయస్థానం!

• • •

నగరానికి నడిగడ్డమీదనే ఉంది న్యాయస్థానం. దానికెదురుగా నాలుగు గజాల ఎత్తైన వేదిక కర్రలతో అమర్చబడింది. దానిపై ఫెరూషియస్ ఎర్రరాతి విగ్రహంలా నిశ్చలంగా భావశూన్యమైన ముఖాకృతితో నిలబడి ఉన్నాడు. ఆ చుట్టుప్రక్కల నున్న ఖాళీప్రదేశం, భవనాల వెలుపలిభాగాలు, మిద్దెలు, గోడలు జనులతో క్రిక్కిరిసి ఉన్నాయి. ఎటుచూచినా మానవాకృతులే గోచరిస్తున్నాయి. ఆప్రజాసమూహంలో అక్కడక్కడ సైనికులు జాగరూకులై నిలబడి ఉన్నారు. వేదికచుట్టూ నాలుగు గజాలదూరంలో ఆయుధహస్తులైన మరికొందరు సైనికులు వర్తులాకారంగా నిలబడ్డారు. ఆ సైనికులమధ్య ఫెరూషియస్‌కు ఎదురుగా ఆరాజ్యానికి ఉన్నత రాజోద్యోగి, గవర్నరు ఒక కుర్చీలో కూర్చొ



పార్వతీ పరమేశ్వరులు

ఫోటో—ఎరా యోగిరాజు (కటక్—1)

న్నాడు. వారివెనుక అనేకులు రాజోద్యోగులు, పాలకవర్గంవారు నిలబడి ఉన్నారు. వేదికకు, సైనికులకు మధ్యప్రదేశం మాత్రం ఖాళీగాఉంది. ఫెరూషియస్‌కు ఎదురుగా ఇరవై గజాల దూరంలో పొడుగాటి ఎత్తుబల్లమీద నలుగురు సైనికులు తమచేతనున్న ధనుస్సులకు బాణాలు సంధించి నిలబడ్డారు. తమకు అల్లంత దూరంలో నిలబడి ఉన్న దండనోద్యోగి సంకేతానికై ఎదురు చూస్తున్నారు.

నాలుగురోజులక్రిందటివరకూ ఫెరూషియస్ ఆ రాజ్యానికి అధినేత. అతడు మహాబలపరాక్రమసంపన్నుడని, అకుంఠితదేశభక్తుడని, ప్రజాసేవాపరతంత్రుడని విశ్వసించి ప్రజలు వానిని నాయకుడుగా ఎన్నుకున్నారు. అతడు నాయకుడుగా ఉన్నంతకాలం తమరాజ్యాన్ని ఏ శత్రువూ కన్నెత్తి చూడలేదని వారికి తెలుసు. ఫెరూషియస్ పేరు శత్రురాజ్యాలవారికి సింహస్వప్నం. కాని, కాలం గడిచిన కొలది ఫెరూషియస్‌కూ వ్యతిరేకశక్తులు కొన్ని రహస్యంగా ఉద్భవించాయి. నాయకునికి వ్యతిరేకంగా అవిరళ ప్రచారం సాగించాయి. దానితో వానిమీద ప్రజలకుండే సదభిప్రాయం సన్నగిల్లి పోసాగింది. విశ్వాసం దూరమై పోసాగింది. నాయకుని గురించి వారి మనోభావాలు తారుమారైనాయి. తమ ఆదర్శాలను రాజ్య సిద్ధాంతాలను పాత మారుస్తున్నాడనే కారణంచేత వానిమీద ద్వేష భావంకూడా వారికి కలిగింది. ఫెరూషియస్ మీద ప్రజల అవిశ్వాసం ప్రబలి ప్రబలి తుదకు నేడు వానిని మరణదండనకు గురిచేసింది. ప్రధాన ప్రజానాయకుడు గనుక ఆరాజ్య గవర్నర్ సమక్షంలో వానికి మరణదండన విధించేఏర్పాట్లు జరిగాయి. అడుగో, ఉన్నతరాజోద్యోగి దుస్తు లలో, ఫెరూషియస్‌కు ఎదురుగా, సిపాయిలకు మధ్య కూర్చున్నాడు గవర్నరు.

వ్యాఘ్రరాజు, ఫెరూషియస్ తనంతతాను మార్జాలమువలె సాధువై పోయాడు. ఒక్కసారి ఆవ్యాఘ్రరాజు విజృంభించి, గర్జించి, లంఘిస్తే సామాన్యప్రజానీకమేగాక సైనికులుకూడా తమ వద్ద ఆయుధాలున్నవనే విషయాన్ని సహితం విస్మరించి పలాయనమంత్రం పఠిస్తారు. ఫెరూషియస్ ప్రచండ ప్రతాపం అటువంటిదే. కాని హఠాత్తుగా అతడలాంటి పనిచేయడుగా! తనబలిదానం ద్వారా రాజ్యంచాలా నేర్చుకుంటుందని, బాగుపడుతుందని వాని విశ్వాసం !

దండనసమయం ఆసన్నమైనకొలదీ ప్రజా కలకలం క్రుంగిపోసాగింది. ఫెళఫెళార్భటులతో పైకిలేచే అగ్నిజ్వాలలు అణిగి అగ్నిగుండంలో కేంద్రీకృతమైనట్లు, వాయుప్రహారానికి కల్లోలితమయే సరస్సు శీతవాతావరణ ప్రభావంచే ఘనీభవించినట్లు, ఫెరూషియస్ మృత్యుఘడియ ప్రభావంచే ఆ వధ్య ప్రదేశ వాతావరణం నిస్తబ్ధమై పోసాగింది.

"వ్యాఘ్రరాజులా గోచరించే ఫెరూషియస్ క్రూరుడా? ప్రజావిశ్వాసాన్ని కోల్పోయినందువ అతడు ద్రోహియా? అయితే ఎవరికి? ప్రజాద్రోహియా, తోడిపాలక వర్గానికి ద్రోహియా, రాజ్య సిద్ధాంతాలకు ద్రోహియా లేక ఆత్మద్రోహియా? వానిలో మానవత్వం ఉందా? లేక మానవత్వాన్ని విస్మరించిన రాక్షసుడా? మారణాయుధాలు ధరించిన కొన్నివేలమంది సైనికులకు భయపడని ఇతర రాజ్యాలు ఫెరూషియస్ పేరు వినడానికే భయపడుతున్నాయి. అట్టి వ్యక్తి ఈ రాజ్యానికి అవసరమా, అనవసరమా? " అని ఇంకా తర్కించే తర్కశాస్త్ర

వేత్తలు, రాజకీయవేత్తలు ఒకరిద్దరు ప్రజా నీకంలో లేకపోలేదు. కాని, నారిభావసంఘర్షణకు ఇంకా పరిష్కారమేదో తోచలేదు. వారి మేథస్సులకు అంతగా పని కల్పించిన వ్యక్తికి మృత్యుఘడియలు సమీపించేస్తున్నాయి. వారి మనోమథనాన్ని గుర్తించి ఈ మారణదండనకు కొద్దిరోజులు వాయిదా ఇప్పించే నాథుడెవరైనా ఉంటే పర్యవసానం ఎలా ఉండేదో!

సమయం ఆసన్నమైపోయింది. దండనాధికారి తనచేతనున్న దండంతో తన ఎదుటనున్న భేరీమీద ఒకదెబ్బకొట్టి మొదటి సూచన చేశాడు. ధనుస్సులు ధరించిన సిపాయిలు ఒకసారి కదిలి బింకంగా నిలబడ్డారు. రెండవ సూచన లభించగానే వారు బాణాలు సంధించిన ధనుస్సుల నెత్తి గురిచూస్తారు. మూడవసూచనతోపాటు వారిబాణాలు ఒకేసారి సంయ్ మని వెళ్లి ఫెరూషియస్ విశాలకాయాన్ని ఛేదిస్తాయి.

ప్రజాసమూహంలో చాలామంది ప్రక్కనున్న వారిగుండె దడదడను వింటున్నారు. వధ్య వేదికమీద నిలబడి ఉన్న ఫెరూషియస్ శిలాప్రతిమలా అలాగే ఉన్నాడు.

భవిష్యత్తును తెలిసికొనడానికి ప్రతిమాన

# నగర హృదయం

వుడు కూడా కుతూహలపడతాడు. 'రేపు'ను గురించి యోచించేవారున్నారు. వచ్చేవారంలో, రాబోయే నెలలో, ముందుసంవత్సరంలో జరగబోయేదానిని గురించి ఊహించేవారున్నారు. కాని, ఈక్షణంలో ఉన్న పరిస్థితి మరుక్షణంలో ఎలా మారుతుందో యోచించేవారు అరుదు.

"ఆపండి! దండన ఆపండి! యుద్ధం! శత్రువులు దండెత్తారు. రాజ్యానికి ముప్పు!" అనే కేకలతోపాటు ప్రమాదాన్ని సూచించే భేరీనాదాలు ఆ నిస్తబ్ద వాతావరణాన్ని ప్రబద్ధలుచేశాయి. ప్రజాసమూహం చకితమై ఒక్కసారి దిక్కులు చూచింది. భయంతో ఒక్కసారి కంపించింది. కలకలం బయలుదేరింది. అది మరుక్షణంలో కోలాహలంగా మారింది.

హఠాత్పరివర్తనం! రాజ్యానికి విపత్కర స్థితి! ఆకస్మిక ప్రమాదం తటస్థించినపుడు ఎంతటివాడికైనా హృదయాందోళన బయలు దేరుతుంది. మనస్సు చలించిపోతుంది. యోచనా శక్తి నశిస్తుంది.

మరణదండనకు రెండవ సూచనగా భేరీమీద దెబ్బకొట్టడానికై ఎత్తిన దండనాధికారిచేయి, దండంతోపాటు అలాగే ఉండిపోయింది. యుద్ధ ప్రమాదాన్ని సూచిస్తూ వచ్చినకేకలు, భేరీనాదాలు చెవులపడగానే ఉలిక్కిపడి కుర్చీలోనుంచి లేచి నిలబడి అయోమయంగా చూడసాగాడు గవర్నర్. సిపాయి వలయానికి వెనుక నిలబడిఉన్న అనేక మంది రాజోద్యోగులు, ప్రజానాయకులు నిశ్చేష్టులై నిలబడిపోయారు. ప్రజాకోలాహలం చెవులబడిన కొన్నిక్షణాలకు వివిధ రూపాలలో రాజ్యకార్యకలాపాలను నిర్వహించే వ్యక్తులకు చైతన్యం కలిగింది.

గవర్నరు దండనాధికారికి సంజ్ఞచేశాడు. దండనాధికారి ధనుస్సుల నెక్కుపెట్టుకొనిఉన్న సిపాయిలకు సంకేతమిచ్చాడు. వారు సంధించిన బాణాలను అమ్ములపొదులలోనికి త్రోసి బల్లదిగిపోయారు.

తుపాకిధ్వని విన్న పక్షిసమూహం వలె, సింహగర్జనవిన్న హరిణకిశోరాల వలె ప్రజాసమూహం గగ్గోలుపెడుతూ చెల్లాచెదరై పోయింది. సిపాయిలూ, అధికారులూ, పాలకవర్గంవారూ మాత్రం ఆ ప్రదేశంలో మిగిలారు. వారంతా అల్లంతదూరంలో గవర్నరుచుట్టూమూగి వాని ఆదేశాలకై ఆత్రంగా చూస్తున్నారు.

"హఠాత్తుగా సంభవించిన విపత్కర స్థితిలో ఫెరూషియస్, రాజ్యానికి అత్యవసరం. వారు సేనాధిపత్యం వహిస్తేనేగాని రాజ్యం రక్షింపబడదు. పదండి! క్షమార్పణ కోరుకొని రాజ్యాన్ని కాపాడమని ఫెరూషియస్‌ను ప్రార్థిద్దాం" అని గంభీరంగా పలికి గవర్నరు వధ్యవేదికవైపు నడిచాడు.

ఐహిక ఆనంద విషాదాలకు, కష్టసుఖాలకు, లాభనష్టాలకు అతీతుడై యోగసమాధిలో మునిగిన మహాపురుషునివలె నిశ్చలంగా నిలబడి ఉన్నాడు ఫెరూషియస్.

ఇద్దరు సైనికులు పరుగునవెళ్లి వేదిక ఎక్కారు. ఫెరూషియస్ బంధనాలు త్రెంచివేశారు. అధికారవర్గమంతా వధ్యవేదికచుట్టూ నిలబడ్డారు. గవర్నరు వధ్యవేదిక ఎక్కి ఫెరూషియస్ ఎదుట మోకరిల్లి, "మీ ప్రజలమైన మమ్ముల నందరినిమన్నించమనివేడుకొంటున్నాను. రాజ్యంమీద శత్రువులు దండెత్తారు. రాజ్యం పరతంత్రమైపోకుండా కాపాడమని ప్రజల పక్షమున ప్రార్థిస్తున్నాను. మీరు సైన్యాధిపత్యం వహించకపోతే, మనస్వాతంత్ర్యం నమసిపోతుంది. మీప్రజలు బానిసలై హీన స్థితికి వస్తారు. వీరాగ్రేసరుడవైన ఫెరూషియస్! కదలండి, ఖడ్గం చేతపట్టండి!" అని ఉచ్చైస్స్వరంతో పలికాడు గవర్నరు.

"మా అధినాయకా, ఫెరూషియస్! రాజ్యాన్ని రక్షించండి!!" అంటూ తలలు వంచారు చుట్టూ నిలబడిన అధికారపాలకవర్గమంతా.

విశాలకాయుడు, మహాబలశాలి, వ్యాఘ్రము వలె భయంకరుడు అయిన ఫెరూషియస్ కన్నుల నుండి జలజల అశ్రుబిందువులు రాలాయి. అతడు నోరువిప్పి ఒక్కమాటైనా మాట్లాడలేదు. చివాలున వధ్య వేదికనుండి క్రిందికి ఉరికాడు. ఒకసైనికుని చేతిలోని ఖడ్గమును లాక్కొన్నాడు. "బిసేమియా రాజ్యానికి జయం!" అని ఖడ్గాన్ని పైకెత్తి గర్జించాడు.

అక్కడఉన్న అధికారవర్గము, సిపాయిలు— "బిసేమియా రాజ్యానికి జయం! ఫెరూషియస్ నాయకునికి జయం!" అనే నినాదాలు చేశారు.

అదేసమయంలో "ఫెరూషియస్ సిద్ధాంతాలు వర్ధిల్లాలి! ప్రజాస్వామ్యం విస్తరించాలి! శత్రుభయం తొలగిపోయింది! విజయపతాక నెత్తండి! శాంతిసందేశాన్నివ్వండి!" అనే కేకలు ఆకాశవాణివలె వినిపించాయి. అంతా అటునిటు చూశారు. తెల్లనిగుర్రాన్ని అధిరోహించిన ఒక యువతి వారిని సమీపించింది. ఆమె తెల్లగా మిస మిసలాడే దుస్తులతో ఉంది. ఉన్నతమైన శరీరం, గులాబిరంగు ముఖం, నీలిరంగు గాజుకన్నులు, బంగారుకేశాలు, ఎత్తుగా విశాలమైన వక్షం! ఆయువతి అందంగాను ఆకర్షణీయంగాను ఉంది. అందరూ కన్నార్పక కొన్ని క్షణాలు ఆమెను చూచారు.

"అమ్మా, సీసీవ్! ఇలా వచ్చావేమి? నీవనే దేమిటి?" అంటూ ఫెరూషియస్ ఆమె శిరమును తనవక్షానికి చేర్చుకొని నిమిరాడు.

"అందరూ నా సాహసాన్ని మన్నించాలి! మన రాజ్యంమీద ఎవరూ దండెత్తలేదు. మనకెటువంటి ప్రమాదమూ తటస్థించలేదు. రాజ్యపాలనలో నాతండ్రి, ఫెరూషియస్ అవలంబించిన విధానాలలోని విశేషాన్ని, సత్యాన్ని ప్రత్యక్షంగా


## సెక్సు పత్రికలు: పుస్తకాలు

**1. "అభిసారిక" సం. చందా రు. 6-00**

దాంపత్య జీవితంలో పురుషుల కెదురయ్యే ఎన్నో సందేహాలకు సమాధానాలతో నెలనెలా వెలువడుతోంది. విడిప్రతి వెల 50 న. పై. ఎడిటర్: రాంషా

**2. "జీవితం" సం. చందా రు. 6-00**

దాంపత్య జీవితంలో స్త్రీల లైంగిక, సాంఘిక, నైతిక సమస్యల కెన్నింటికో సరళమైన శైలిలో జవాబులిచ్చే పత్రిక. విడిప్రతి 50. న. పై. ఎడిటర్: శిరీష

**3. "సృష్టిరహస్యం" రు. 1-25**

శాస్త్రీయ దృక్పథంతో, సవిమర్శగా వెలువడిన పుస్తకం

**4. లైంగిక వ్యాధులు రు. 1-00**

**5. లైంగిక సమస్యలు రు. 0-75**

పై రెండు పుస్తకాలు వివాహిత పురుషులు ఎదుర్కొనే ఎన్నో సమస్యలకు జవాబుగా వ్రాయబడ్డవి.

**వలయువారు వ్రాయండి:**

**అభిసారిక కార్యాలయం**

**సామర్లకోట, తూ. గో.**

# ఉత్తరాలు

( 2 వ పేజి తరువాయి)

(రచయిత్రి?) రచనలో 'అయిడియలిజం' మోతాదు ఎక్కువ కనబడుతోంది. తీపి మరీ తింటున్నట్లుంది.

—ఏ. వి. రామన్న
(సయాన్—బొంబాయి)

★ 'రచయిత్రి' కాదు; రచయిత.

—ఎడిటర్

## అనవసరం

శ్రీ 'ధనిష్ఠ'గారి సీరియల్ నవల 'కెరటాలు' ఇప్పటివరకూ బాగా నడిచినది. కానీ విశాఖ పట్టణము, వాల్తేరులలో కలరోడ్లు, వాటి మధ్య కోణాలు, వాటి పొడవులు ఇత్యాదులు చాలా అనవసరమనిపించింది. వీటివల్ల కథ గమనం కుంటుపడింది. సంభాషణలు చాలా బాగున్నవి. మొత్తంమీద కథ రసవత్తరంగానే ఉంది.

—సి. రుక్మిణి
(బెంగుళూరు-3)

## సుఖాంతం కావాలి!

ఈ వారం (7—2—'62) ప్రభ చక్కని గెటప్‌తో శోభించింది. 'తెలిసిన విలువలు' చాలా బాగుంది. కాని మీ రెప్పుడూ విషాదాంత కథలనే ప్రచురిస్తున్నారు. సుఖాంత కథలైతే చదువ బుద్ధేస్తుంది. ఈ ట్రాజెడీ, కామెడీల గురించి కరి కోటేశ్వరరావు (బేలంపల్లి) వ్రాసినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కనుక దయచేసి వీలైనంత ఎక్కువగా సుఖాంత కథలనే ప్రచురిస్తారని నమ్ముతున్నాను.

—సి. యువరాజు సింగ్
(పాకాల)

• • •

ఈ వారం (7—2—'62) ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ముచ్చటగొలిపే శీర్షికలు, వ్యాసాలు, కథలు, మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చినవి. కొన్ని చిత్రములు అసందర్భముగా ఉన్నవి. ఉదాహరణకు 7—2—'62 సంచికలో 44 వ పేజీలో ప్రచురితమైన ఎ. కె. ఎల్. నాదన్ గారు వేసిన చిత్రములో ఒక లోపమున్న దని పాఠకులు గమనించియుండురని తలుస్తాను. 1వ తరగతి వాడికి ఆల్జీబ్రా లెక్కలు చెప్తారా? అది సందర్భముగా లేదు. ఇకముందు ఇటువంటి లోపాలు దొర్లకుండునని ఆశిస్తున్నాను.

—శ్రీరామారావు, అడవికొలను
(విజయవాడ)

• • •

7—2—'62 నాడు వెలువడిన ఆంధ్రప్రభ సచిత్రవారపత్రికలోని గాడేపల్లి సీతారామయ్య గారు రచించిన 'తెలిసిన విలువలు' నన్నాకర్షించి నది. ఇందలి పాత్రపోషణ కడు సహజంగా ఉన్నది.

—వావిలాల లక్ష్మీనారాయణ
(హైదరాబాదు—24)

## 'ప్రత్యేకమైన స్థానం'

ఇన్నాళ్లనుంచీ ప్రచురించబడే ముళ్లపూడి వెంకటరమణగారి 'రాజకీయ బేతాళ పంచ వింశతిక' కథలు ఒక ఎత్తూ, ఈ వారం (31—1—'62) ప్రచురితమయినది ఒక్కటీ ఒక ఎత్తు. ఇంత చక్కగా నేటి పరిస్థితులను హాస్య ధోరణిలో విమర్శించినందుకు, వారిని అభినందించకుండా ఉండలేకపోతున్నాను. ముళ్లపూడి వారికి తెలుగు కథా రచయితలలో ఒక ప్రత్యేకమయిన స్థానం ఎప్పుడో ఏర్పడింది!

—'పద్మ'
(గుంటూరు)

## చిత్రకారులకు ప్రోత్సాహం

'జాతీయ పతాక పరిరక్షణ' ముఖచిత్రంతో ఈ వారం (31-1-'62) ప్రభ చాలా నిండుగా ఉన్నది. రావుగారి 'ఎన్నికల పంచతంత్రం' గ్రామానికి చాలా హుషారుగా నడుచుచున్నది. రావుగారికి నా ధన్యవాదములు. సినీ నటీనటుల ఫొటోలను ఇటు ముఖ చిత్రంతోను మధ్య పేజీల్లోను చూడాలంటే విసుగెత్తుతున్నది. మధ్య పేజీల్లో ఇకమీదటనైనా చిత్రకారులు వేసిన మంచి చిత్రాలను వేసిన పత్రికకు ప్రత్యేక అలంకారము చేకూరటమేకాక ఎంతోమంది చిత్రకారులను ప్రోత్సహించిన వారవుతారు. త్వరలోనే పై సూచనను అమలు జరుపుదురని ఆశించుచున్నాను.

—టి. కృష్ణమూర్తి
(గోరంట్ల)

## భుజాలు ఎగరేస్తాం!

వారం వారానికీ ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక అంత సుందరంగా ముస్తాబవటం ఇతర రాష్ట్రాలలో ఉన్న మాకు చాలా గర్వకారణంగా ఉంది. సర్వశోభితమైన ఈ వారం (31-1-62) సంచికను ఇక్కడ నాతోపాటు చదువుకొనే హిందీ, బెంగాలీ, పంజాబీ మొదలయిన వాళ్లకు (తెలుగుభాషఅని ఉందని ఎంతమొత్తుకున్నా విన ర్లేండి) చూపించి ప్రభలాంటి ఉత్తమ వార పత్రిక మీ భాషల్లో ఉన్నదా మరి? అని అడిగి భుజా లెగరవేస్తూంటాం.

ఈవారం ప్రభలో ముఖచిత్రంఅరోకిక్స్తాయికి వెళ్లిందనుకుంటాను. శంకర్ బొమ్మల ప్రత్యేకత వేరే చెప్ప నక్కరలేదు. సరేగానీ, మా 'తెలుగు తల్లి' కోసం ఎంతకాలం ఊరిస్తారు? మధ్య పేజీల్లో వేసే సినీమా తారల బదులు చక్కని ఆర్ట్ పేపరు మీద తెలుగు తల్లి సౌందర్యాన్ని మాకు చూపించగూడదూ?

—వి. రామక్రిష్ణారెడ్డి
(సాగర్ విశ్వవిద్యాలయము—మధ్యప్రదేశ్)

### 'మన తెలుగుతల్లి'

సహృదయులు అయిన తెలుగు వారి సహాయ సహకారాలతో, పాఠకుల చేయూతతో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక ద్వారాలోనే మన తెలుగుతల్లి శీర్షిక ప్రచురణ ప్రారంభించగలమని తెలియ పరచుచున్నాము.

—ఎడిటర్

## లోపంలేదు

అన్నట్టు ఈ మధ్య (మీ) మా ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక చాలా బాగుంటున్నది. 31—1—'62, 7—2—'62 సంచికలలో అసలు లోపమనేది ఎత్తి చూపించలేమంటే నమ్మండి.

—నేతి సుబ్రహ్మణ్యం
(బందరు)

## చెబితే సవరించుకోవచ్చు

14–2–1962 వ తేది సంచికలో ఉత్తరాల శీర్షిక ఉద్దేశ్యం గురించి సి. ఛాయ (ధర్మవరం) గారు 'పేజీలు పొరపాటయితే ఉత్తరాలు వ్రాయడం, ఎడమచెయ్యి చిటికెనవేలు వేయలేదని చిత్రకారుల లోపం తెలుపడం— ఇటువంటి కొంటె విమర్శలు మాత్రం తరచు ప్రభలో మనకు దర్శనమిస్తూనే ఉంటాయి'— అని వ్రాసినారు. అసలు విమర్శఅంటే ఏమిటో సి. ఛాయగారికి తెలియదులా గుంది. పేజీల పొరబాటును గురించి వెంటనే తెలియజేసినయెడల రెండవసారి అలాటి పొరబాటు కలుగకుండా సంపాదకులు చూడగలరు. అందువలన రాబోవు పత్రికలు ఆ చిన్న లోపము కూడా లేకుండా మన కగుపించగలవు. సాధారణంగా పేజీలు పొరపా

---

నిరూపించడానికై ఇదంతా నేను మాలంగరక్షకులచే ప్రదర్శింపజేసిన యుక్తి. ఇప్పటికి మీరంతా ఫెరూషియస్ ప్రభావాన్ని, ఆయనలోని సత్యాన్ని గుర్తించారనుకుంటాను" అని అధికారవర్గాన్ని ఉద్దేశించి పలికింది సేసీవ్.

కొన్నిక్షణాలు వారందరూ ఆమెవైపు ఆశ్చర్యంతో చూశారు.

"బిసేమియా రాజ్యానికి జయం!"

"ఫెరూషియస్ నాయకునికి జయం!"

"సేసీవ్ కుమారికి జయం!" అనే నినాదాలతో ఆ నగరప్రాంగణం స్పందించింది. ★